> మీ ఆత్మలకు అన్యాయం చేసుకున్న దాసులారా అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా అల్లాహ్ అన్ని పాపాలను క్షమిస్తాడు
> (ఖుర్ఆన్ 39:53)

పశ్చాత్తాపం కోసం ముఖ్యంగా, నిజాయితీ, పశ్చాత్తాపం, మరలా పాపం చేయకుండా ఉండడం, అలాగే పునరావృతం చేయ కూడదనే ఉద్దేశం కలిగివుండాలి. ఇస్లాం స్వీయ అభివృద్ధి, స్వీయ శుద్ధీకరణ యొక్క నిరంతర ప్రక్రియను ప్రోత్సహిస్తుంది. ఈ ప్రక్రియ వ్యక్తి, దేవుడి మధ్య నేరుగా జరుగుతుంది. పాపాలు దూరం చేయడానికి ఎవరి మధ్యవర్తిత్వం అవసరంలేదు. ఇంకా, దేవుడు పాపాలను క్షమించడానికి తనను తాను ప్రాణత్యాగం చేసుకోవాల్సిన అవసరం లేదు.

## 6. జవాబుదారీతనం & అంతిమ న్యాయం

దేవుడు అత్యంత న్యాయాధీశుడు, తీర్పు రోజున ప్రతి వ్యక్తి తమ స్వంత చర్యలకు బాధ్యత వహిస్తాడని ఇస్లాం బోధిస్తుంది.

ప్రతి వ్యక్తికి జవాబుదారీతనం ఉంటుంది, ఎందుకంటే వారికి మంచి, చెడులను గుర్తించే, ఎంపిక చేసుకునే స్వేచ్ఛ, తెలివితేటలు ఉన్నాయి.

ప్రతి వ్యక్తికి బహుమానం లేదా శిక్ష విధించబడే తీర్పుదినం అనేది సంపూర్ణ న్యాయం యొక్క అవసరం. ఇది లేకపోతే ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరికి నిజమైన న్యాయం లభించనందున, ఈ జీవితమే అన్యాయాలతో నిండిపోతుంది.

ఇస్లాం బోధించేది ఏమిటంటే; మనం మన బాధ్యతలను ఎంత చక్కగా నిర్వర్తించామో, మన స్వేచ్ఛా సంకల్పాన్ని ఎలా వినియోగించుకున్నామనే దానిపై తీర్పు వస్తుంది. మనం చేసే ప్రతి విషయం తెలిసిన, సర్వజ్ఞుడు, సర్వజ్ఞాని అయిన దేవుడు మనల్ని తీర్పు తీర్చుతాడు. ఇది మరింత సామరస్య పూర్వక సమాజాన్ని ప్రోత్సహిస్తుంది. న్యాయమే చివరికి విజయం సాధిస్తుందని తెలుసుకుని ప్రజలకు సంతృప్తిని ఇస్తుంది.

## 7. ఆచరించదగిన & సమతుల్య జీవన విధానం

ఇస్లాం, విశ్వాసం – సదాచరణమధ్య సరైన సమతుల్యతను అందిస్తుంది, ఎందుకంటే ఈ రెండూ స్థిరమైన జీవితానికి అవసరం.

ఇది అన్ని రకాల పరిస్థితులకు మార్గదర్శకత్వం అందిస్తుంది. ప్రజల ఆధ్యాత్మిక, శారీరక, మానసిక, సామాజిక అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన ఆచరణాత్మక ఆరాధనలతో కూడిన ఆచరణాత్మక ధర్మం ఇస్లాం.

అనేక ప్రయోజనాలను కలిగి ఉన్న ఆరాధన యొక్క ఆచరణాత్మక పనులకు ఉదాహరణలు:

- రోజువారీ ఐదు పూటల ప్రార్థనలు(నమాజ్) – దేవునితో క్రమం తప్పకుండా, సంబంధాన్ని పెట్టుకోవాలన్న ఆధ్యాత్మిక అవసరాన్ని సంతృప్తి పరచడం ద్వారా ఆత్మను సుసంపన్నం చేస్తుంది. (ముఖ్యంగా నేటి బిజీగా ఉండే జీవనశైలిలో). దైవాన్ని నమస్కరించడం, సాష్టాంగం ద్వారా వినయ వినమ్రుతులు జనింపజేస్తుంది. సమాజంలో మానవుల మధ్య, అడ్డంకులు/అహంకారం/జాత్యహంకారం తొలగిస్తుంది; వ్యక్తి దేవుని ముందు క్రమం తప్పకుండా నిలబడటం వలన పాపాలు చేయకుండా ఉండటానికి సహాయపడుతుంది.
- తప్పనిసరి దానం (జకాత్) – ఒక వ్యక్తిని స్వార్థం నుండి శుద్ధి చేస్తుంది; పేదలకు సహాయపడాలని ప్రోత్సహిస్తుంది; దైవ ప్రసాదితాలను గుర్తు చేస్తుంది; పేదరికాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది; ధనిక – పేద మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది.
- రంజాన్ ఉపవాసం – ఆధ్యాత్మిక వికాసం, ఆత్మ ప్రక్షాళనను ప్రోత్సహిస్తుంది; వైద్యపరంగా అనేక లాభాలున్నాయి; పేదవారిని ఆదుకోవాలన్న భావన కల్పిస్తుంది; ఎల్లప్పుడూ దైవ విధేయులుగా జీవితం గడపడానికి శిక్షణ ఇస్తుంది.
- హజ్ తీర్థయాత్ర – ప్రతి రంగు, జాతి, ప్రాంతపు వ్యక్తులను ఏకం చేస్తుంది, ఎందుకంటే యాత్రికులు సాధారణమైన, ఒకేవిధమైన తెల్లటి దుస్తులు ధరిస్తారు, అదే సమయంలో అనేక మంచి పనులు కూడా చేస్తారు.

ఇస్లాం, దేవుని తరపు నుండి వచ్చింది కనుక, ఇందులోని ప్రతి ఆదేశం సరిగ్గా ఆచరించినప్పుడు వ్యక్తికి, సమాజానికి ప్రయోజనకరంగానే ఉంటుంది. ఖురాన్ బోధనలలో – క్షమించే, ఒకరి పట్ల దయ, సహనంతో, నిరాడంబరంగా, నిజాయితీగా ఉండటం; భార్య, తల్లిదండ్రులు, కుటుంబం, వృద్ధులను గౌరవించడం ఉన్నాయి. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక వ్యక్తిగత, సామాజిక రుగ్మతలను నిరోధించే బోధనలు, సూత్రాలు ఇస్లాంలో ఉన్నాయి.

## 8. విశ్వ వ్యాప్త & కాలాతీత సందేశం

సృష్టి ఆరంభం నుండి తీర్పు దినం వరకు అన్ని సమయాలలో మానవులందరికీ వర్తించే సందేశం ఇస్లాంలో ఉంది. ఇది ఎప్పటిలాగే నేడు కూడా వర్తిస్తుంది.

> దేవుడు అందరికీ అందుబాటులో ఉంటాడు. జాతి, సంపద, లింగం, జాతీయత లేదా సామాజిక వర్గం ద్వారా కాకుండా – ప్రజలు తమను తాము విశ్వాసం, న్యాయమైన పనుల ద్వారా మాత్రమే దేవుని అనుగ్రహాన్ని పొందగలరు.

## ముగింపు

ఇస్లాం సందేశం – నూహ్, ఇబ్రాహీం, మూసా, ఈసా మరియు ముహమ్మద్ (వారందరికీ శాంతి కలుగుగాక) ప్రవక్తలందరి సందేశం. వారందరూ తమ ప్రజలను " ఒకే నిజమైన దేవునికి విధేయత చూపండి" అని పిలిచారు, అంటే అరబిక్లో "ముస్లిం"గా మారడం... దైవ సమర్పణ, దేవుని గొప్పతనాన్ని అంగీకరించడం, అతనిని మాత్రమే ఆరాధించడం, జీవిత లక్ష్యాన్ని నెరవేర్చడం ద్వారా, పైన పేర్కొన్న ఇస్లాం యొక్క లెక్కలేనన్ని ప్రయోజనాలను పొందవచ్చు.


సంప్రదించండి
ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్
www.discovertruepath.com
You Tube : DiscoverTruePath




# ఇస్లాంయే ఎందుకు ?

## ఇస్లాం యొక్క కొన్ని ప్రత్యేకతలు, ప్రయోజనాలు, విశిష్ట అంశాలు




మౌలిక విషయాలు
తెలుసుకుందాం

Toll Free 1800 572 3000
www.discovertruepath.com
You Tube : DiscoverTruePath

# ఇస్లాం యే ఎందుకు?

ఈ కరపత్రంలో ఇతర విశ్వాసాలతో పోలిస్తే ఇస్లాం యొక్క కొన్ని ప్రత్యేకతలు, ప్రయోజనాలు, విశిష్ట అంశాల గురించి చర్చించబడింది.

## 1. సృష్టికర్తతో సన్నిహిత సంబంధం

ఇస్లాంలో ప్రధానంగా, సృష్టికర్త అయిన దేవుడితో ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత సంబంధంపై దృష్టి కేంద్రీకరించబడింది. ఇది శాశ్వతమైన ఆనందానికి మూలమైన, దేవుని యొక్క సరైన అవగాహన కలిగి ఉండమని విశ్వాసిని ప్రోత్సహిస్తుంది.

> "అల్లాహ్ సంస్మరణ ద్వారానే హృదయాలకు తృప్తి లభిస్తుంది."
> (ఖుర్ఆన్ 13:28)

దేవుడు శాంతికి మూలం అని ఇస్లాం బోధిస్తుంది. ఈ ముఖ్యమైన సంబంధంపై దృష్టి పెట్టడం, దేవుని మార్గదర్శకత్వాన్ని అనుసరించడం ద్వారా, విశ్వాసులు మనశ్శాంతి, హృదయ ప్రశాంతతను పొందగలుగుతారు. కోరికలను అనుసరించడం లేదా భౌతిక ఆస్తులు కూడబెట్టు కోవడం వంటి ఇతర మార్గాల ద్వారా శాశ్వత ఆనందాన్ని ఎన్నటికీ పొందలేము. దీనిని దేవుని పట్ల సరైన అవగాహనతో మాత్రమే పొందగలము. ఈ సన్నిహిత సంబంధానికి ప్రాథమిక కారణం ఏమిటంటే, సృష్టికర్తతో ముస్లిం ప్రత్యక్ష సంబంధం కలిగి ఉంటాడు, దేవుడిని ఆరాధించడంలో ఇతరుల లేదా సృష్టిరాశుల మధ్యవర్తిత్వం అవసరం లేదు.

## 2. జీవితంపై సానుకూల దృక్పథం

ఇస్లాం ఒక వ్యక్తికి అతని జీవితంలో జరిగే మంచి చెడు సంఘటనలపై స్పష్టమైన అభిప్రాయాన్ని ఇస్తుంది. ఎందుకంటే నిజానికి అవి దేవుని తరపు నుండి వచ్చిన పరీక్షలు. ఇది ఒక వ్యక్తికి, జీవిత లక్ష్యాన్ని అర్థం చేసుకోవడానికి ప్రోత్సహిస్తుంది, అంటే దేవుడిని గుర్తించడం, అతనికి విధేయత చూపడం. ఎవరు ఇష్టపూర్వకంగా దైవ మార్గదర్శకత్వాన్ని ఎంచుకుంటారో వారిని పరీక్షించడానికి తెలివి, స్వేచ్ఛా సంకల్పంతో మానవులను సృష్టించాడు. ఈ జీవితం ఒక అంతిమ పరీక్షా మైదానం, మనకు జరిగే ప్రతిదాన్ని మనం కంట్రోల్ చేయలేనప్పటికీ, మనం ఎలా ప్రతిస్పందించాలో మనం నియంత్రించవచ్చు. ఒక వ్యక్తి తన ఆధీనంలో ఉన్నదానిపై దృష్టి పెట్టాలని, దేవుడు ప్రసాదించిన వాటికి దేవునికి కృతజ్ఞతలు చెప్పాలని, కష్టాల్లో సహనం వహించాలని ఇస్లాం ప్రోత్సహిస్తుంది. సహనం, కృతజ్ఞత – ఇది సంతోషకరమైన జీవితానికి మూలసూత్రం. దైవాన్ని మరచిపోవడానికి కారణమయ్యే ప్రపంచ సుఖం నుండి విముక్తి పొందాలని విశ్వాసిని ఇస్లాం ప్రోత్సహిస్తుంది, మరోవైపు తీవ్రమైన కష్టాలు సహనం కోల్పోవడానికి, దేవుడిని నిందించడానికి కారణమవుతాయి. భౌతిక ప్రపంచంతో అతిగా మమేకం కాకపోవడం ద్వారా, ఎలాంటి విపత్కర పరిస్థితులైనా, ముస్లిం చాలా సులువుగా ఎదుర్కొంటాడు. సమాజానికి ప్రయోజనకరంగా, ఉదారంగా ఉంటాడు. ఇది జీవితంపై నైతిక సమతుల్యం, ఆశావాద భావానికి దారితీస్తుంది.

## 3. స్వచ్ఛమైన,స్పష్టమైన దైవ భావన

ఇతర మతాల వలె, ఇస్లాం ధర్మం – దాని పరిచయకర్త, లేదా దాని పుట్టిన ప్రదేశం పేరుతో పెట్టబడలేదు. ఇస్లాం అనేది విశ్వానికి సృష్టికర్త అయిన దేవునికి విధేయతను సూచించే జీవితవిధానం.

దాని ప్రధాన సౌందర్యాలలో ఒకటి, ఇది దేవుడి సంపూర్ణ గొప్పతనాన్ని, దేవుడి ప్రత్యేకతను పూర్తిగా, యేవిషయంలోనూ రాజీపడకుండా అంగీకరిస్తుంది. ఇది దేవుని లక్షణాల గురించి ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలలో ప్రతిబింబిస్తుంది.

### దేవుడు ఒక్కడే & అద్వితీయుడు

- దేవునికి భాగస్వాములు, సమానులు మరియు ప్రత్యర్థులు లేరు.
- దేవునికి తల్లి, తండ్రి, కుమారులు, కుమార్తెలు లేదా భార్యలు లేరు.
- దేవుడు మాత్రమే అన్ని ఆరాధనలకు అర్హుడు.

### దేవుడు సర్వశక్తిమంతుడు

- దేవునికి అన్ని విషయాలపై పూర్తి అధికారం, శక్తి ఉంది.
- దేవునికి విధేయత అతని శక్తిని పెంచదు, లేదా అవిధేయత అతని శక్తిని తగ్గించదు.

### దేవుడు అత్యంత ఉన్నతుడు

- దేవుని కంటే గొప్పది, లేదా పోల్చదగినది ఏదీ లేదు.
- దేవుని లక్షణాలు, అతని సృష్టి లక్షణాన్ని పోలి ఉండవు.
- దేవుని అంశం, ఎవరిలోనూ లేదా దేనిలోనూ లేదు.

### దేవుడు పరిపూర్ణుడు

- దేవుడికి విశ్వాన్ని సృష్టించిన తర్వాత ఏడవ రోజు విశ్రాంతి తీసుకోవడం వంటి మానవ బలహీనతలు లేవు.
- దేవుడు ఎల్లప్పుడూ పరిపూర్ణ లక్షణాలను నిర్వహిస్తాడు. ఇతర మతాలు పేర్కొన్నట్లుగా "మనిషిగా మారడం" వంటి పరిపూర్ణతకు విరుద్ధమైనవి ఏమీ చేయడు.
- దేవుడు తన స్థాయి కంటే హీనమైన పనులు చేయడు, కనుక దేవుడు మనిషిగా మారి మానవ లక్షణాలను స్వీకరిస్తే, అతను ఇకపై దేవుడిగా ఉండడు.

## 4. బలమైన ఆధారాలు & విశ్వాసం

రెండింటినీ నొక్కి చెబుతుంది

ఇస్లాం అనేది, విశ్వాసం & స్పష్టమైన రుజువుపై ఆధారపడి ఉంటుంది.

ఇది ఈజీవితం, మన చుట్టూ ఉన్న విశ్వం గురించి ఆలోచించడానికి, దేవుడు ఇచ్చిన తెలివితేటలను ఉపయోగించమని ప్రజలను ప్రోత్సహిస్తుంది. ఈ జీవితం ఒక పరీక్ష అయినప్పటికీ, సత్యాన్ని అంగీకరించ గలిగేలా ఓపెన్ – మైండె, నిజాయితీ గల వ్యక్తులకు దేవుడు తగిన సూచనలను, మార్గదర్శకాలను అందించాడు.

> "మేము సత్యాన్ని స్పష్టంగా తెలిపే వాక్యాలను అవతరింప జేశాము. దేవుడు తాను కోరిన వారిని సన్మార్గంలో నడిపిస్తాడు"
> (ఖుర్ఆన్ 24:46)

ఇతర మతాల మాదిరిగా కాకుండా, ఇస్లాం గ్రంథమైన ఖుర్ఆన్, దేవుని తరపు నుండి వచ్చిందనటానికి, అనేక స్పష్టమైన రుజువులు, తగిన సూచనలు, అద్భుతాలు ఉన్నాయి.

### ఖుర్ఆన్

- 23 సంవత్సరాల కాలం పాటు అవతరించినప్పటికీ, ఏ లోపాలు లేదా వైరుధ్యాలు లేకుండా స్వచ్ఛంగా ఉంది.
- ఇతర గ్రంథాల వలె కాకుండా – మార్పు చేర్పులకు గురి కాకుండా, ప్రతీ పదం, దాని అసలు అరబిక్ భాషలో సురక్షితంగా ఇప్పటికీ ఉంది.
- సత్య మార్గాన్ని, నిజాయితీగా వెతుకుతున్న వారందరిని ప్రభావితం చేసే, సరళమైన, స్వచ్ఛమైన, సందేశాన్ని కలిగి ఉంది.
- అరబిక్ వాక్చాతుర్యం, భాషా సౌందర్యం, శిఖరాగ్రంగా, విశ్వవ్యాప్తంగా పిలువబడే ఒక ప్రత్యేకమైన, అసమానమైన భాషా శైలిని కలిగి ఉంది; అయితే ఖుర్ఆన్ నిరక్షరాస్యుడైన ప్రవక్త ముహమ్మద్ (స) పై అవతరింపచేయబడింది.
- 1400 సంవత్సరాల క్రితమే, ఇటీవల కనుగొన్న అనేక అద్భుతమైన శాస్త్రీయ వాస్తవాలను కలిగి ఉంది.
- ఖుర్ఆన్ యొక్క అనేక విశిష్ట, అద్భుత అంశాలకు అత్యంత హేతుబద్ధమైన వివరణ ఏమిటంటే; అది దేవుడు తప్ప మరొకరి ద్వారా సంభవం కాదు.

## 5. పాప క్షమాపణ

ఇస్లాం దేవుని దయపై ఆశ, అతని శిక్ష పట్ల భయం మధ్య సమతుల్యతను ప్రోత్సహిస్తుంది – ఈ రెండూ సానుకూల మరియు వినయపూర్వకమైన జీవితాన్ని గడపడానికి అవసరం.

మనం పాప రహితంగా పుట్టాము కానీ పాపాలు చేయడానికి స్వేచ్ఛా సంకల్పం ఉంది. దేవుడు మనలను సృష్టించాడు, మనం బలహీనతలు లేనివాళ్ళముకాము, పాపాలు చేస్తామని తెలుసు, కానీ ఆ తప్పులకు మనం ఎలా ప్రతిస్పందిస్తామనేది ముఖ్యం. దేవుడు అత్యంత దయగలవాడని, నిజాయితీగా పశ్చాత్తాపపడాల నుకునే వారిని క్షమిస్తాడని ఇస్లాం బోధిస్తుంది.